# పరిశుభ్రతా ప్రతిజ్ఞ

మహాత్మా గాంధీజీ ఎటువంటి భారతదేశాన్ని చూడాలని కలలు కన్నారో అది ఒక్క స్వతంత్ర రాజకీయ భారతమే కాకుండా పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారు. మహాత్మా గాంధీజీ భారతమాత దాస్య శృంఖలాలు త్రెంచి స్వాతంత్ర్యం సముపార్జించారు. ఇప్పటి మన ప్రధాన కర్తవ్యం అశుభ్రతను తొలగించి భారతమాతకు సేవ చేయుటయే.

- నేను పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాల పరిశుభ్రతకోసం కొంత సమయం కేటాయిస్తానని శపథం చేస్తున్నాను.

- ప్రతి సంవత్సరంలో 100 గంటలు మరియు ప్రతి వారానికి 2 గంటల శ్రమదానం చేసి పరిశుభ్రంగా ఉండే సంకల్పానికి కట్టుబడి ఉంటాను.

- నేను అశుభ్ర పరచను, మరియు వేరే వారిని పరిసరాల అశుభ్రం చేయనివ్వను.

- మొట్టమొదటిగా నేను నాతో ప్రారంభించి, నా కుటుంబంలో, మా వీధిలో, మా ఊరిలో, మరియు నేను పనిచేయు కార్యాలయములో ఈ కార్యక్రమము మొదలుపెడతాను.

- ప్రపంచంలో ఏ దేశంలోనైనా పరిశుభ్రత కనిపిస్తుందంటే దానికి కారణం ఆ దేశ ప్రజలు దాన్ని పరిశుభ్రంగా ఉంచటం మరియు ఇతరులను అపరిశుభ్రత చేయనీయక పోవటమే అని నేను నమ్ముతాను.

- ఈ విషయంలో నేను, వీధి వీధికి మరియు వార్డు వార్డుకి "స్వచ్ఛ భారత్ మిషన్" యొక్క ప్రచారాన్ని నిర్వహిస్తాను.

- నేను ఈరోజు నుండి 100 మందితో, నాలాగా పరిశుభ్రత కోసం 100 గంటలు పనిచేసేటట్లు చూస్తానని ప్రమాణం చేస్తున్నాను.

- ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు, మొత్తం భారతదేశాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతున్నాను.

***